**నీలగిరి నిత్యపద్యం**

(ఆటవెలది)

అపజయములు కలుగ
యవనిలోనెపుడును
తప్పటడుగులనుచు తలచవలదు
అనుభవములె మనకు నగును
గుణపాఠంబు
భవితలోన నవియె బనికివచ్చు

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 102 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 10-7-2025 | పేజీలు -8 | వెల: రూ. 5.00




## నమీబియా పర్యటనలో మోడీ

- ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రధానం

న్యూఢిల్లీ
నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత

-మిగతా 2 లో





# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా

## నీటి వాటాలపై మీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం

- అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్

హైదరాబాద్,జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు.

-మిగతా 2 లో

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం


## ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు



- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కేసీఆర్
- బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

హైదరాబాద్ జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల వయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని

-మిగతా 2 లో



## ఎలాన్ మస్క్ కంపెనీకి షాక్

- గ్రోక్‌ను బ్యాన్ చేసిన తుర్కియే..!

వాషింగ్టన్
ఎలాన్ మస్క్ కంపెనీ ఎక్స్ఏఐ అభివృద్ధి చేసిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను నిషేధించాలని టర్కిష్ కోర్టు ఆదేశించింది. తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్‌తో పాటు దేశంలోని ప్రముఖ వ్యక్తుల గురించి చాట్‌బాట్ అవమానకరమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినట్లుగా ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానంగా అధ్యక్షుడు ఎర్డోగన్, తుర్కియే వ్యవస్థాపకుడు ముస్తఫా కెమాల్ అటాటర్క్ గురించి గ్రోక్ అభ్యంతరకరమైన సమాధానాలు ఇచ్చిందంటూ టర్కిష్ ప్రభుత్వ అనుకూల వార్తా ఛానెల్ ఎ హేబర్ పేర్కొంది. దాంతో టర్కీ ఇంటర్నెట్ చట్టం ప్రకారం.. ముప్పుగా పేర్కొంటూ

-మిగతా 2 లో



## నేను కష్టపడి చదవి పైకి వచ్చా

- మీరు తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ
- మోదీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు. కేంద్ర మంత్రి బండి

-మిగతా 2 లో




## మసి పూసి మారేడు కాయ చేస్తే నిజాలు దాగవు..

- రేవంత్‌కు హరీశ్‌రావు కౌంటర్..!
- రైతు ప్రయోజనాల కంటే మీకు రాజకీయ ప్రయోజనాలే ఎక్కువా?
- తెలంగాణ ప్రయోజనాల కంటే ఆంధ్రాకు నీళ్ల తరలించడంపైనే దృష్టి పెట్టారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్ జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మసి పూసి మారేడు కాయ చేస్తే నిజాలు దాగవని.. మేడిగడ్డను పడావు పెట్టి నీళ్లను కిందకు వదిలి రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు అయ్యిందని.. మేడిగడ్డను రిపేర్ చేయాలని ఎన్డీఎస్ఏ చెప్పినా, ఎల్అండ్‌టీ రిపేర్ చేయడానికి సిద్ధపడినా ఎందుకు మరమ్మతులు చేయడం లేదన్నారు. అప్పుడు ప్రాణహిత చేవెళ్ల

-మిగతా 2 లో



## పరువు తీసుకున్న పాకిస్తాన్..!

- అబ్దుల్ రవూఫ్ ఉగ్రవాది కాదన్న హీనా రబ్బానీ..!
- మాజీ మంత్రికి షాక్ ఇచ్చిన జర్నలిస్ట్..!

ఇస్లామాబాద్ జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఉగ్రవాదులకు పాకిస్తాన్ స్వర్గధామమని యావత్ ప్రపంచానికి తెలుసు. కానీ, పాకిస్తాన్ ప్రభుత్వం, నాయకులు మాత్రం అంగీకరించరు. ఉగ్రవాదులను యోధులుగా, స్వాతంత్ర్య పోరాట యోధులుగా చెప్పుకుంటుంది. అయితే, అప్పుడప్పుడు పాకిస్తాన్ నైజం బయటపడుతున్నది. తాజాగా మరోసారి పాకిస్తాన్ అడ్డంగా దొరికిపోయింది. ఆ దేశ మాజీ

-మిగతా 2 లో

## గుజరాత్‌లో ఘోరప్రమాదం

- వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు
- 9మంది మృతి..పలువురికి గాయాలు



అహ్మదాబాద్ జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో

-మిగతా 2 లో

## సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

- వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు
- కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం

హైదరాబాద్,
సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు.



-మిగత2 లో

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా

(మొదటి తరువాయి)

రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

(మొదటి తరువాయి)

అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్ల తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్‌ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని - ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల ప్రక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# నమీబియా పర్యటనలో మోడీ

(మొదటి తరువాయి)

మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెరటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెరటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

# నేను కష్టపడి చదవి పైకి వచ్చా

(మొదటి తరువాయి)

సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

## ఎలాన్ మస్క్

# కంపెనీకి షాక్

(మొదటి తరువాయి)

గ్రోక్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు. కోర్టు బుధవారం పిటిషన్‌ను ఆమోదించింది. నిషేధాన్ని వెంటనే అమలు చేయాలని దేశ టెలికమ్యూనికేషన్ అథారిటీని ఆదేశించింది. అయితే, ఎలాంటి ప్రశ్నలు అడిగినా.. ఈ చాట్‌బోట్ ఎలాంటి ఫిల్టర్ లేకుండా సమాధానాలు ఇస్తుండడం ఇబ్బందికరంగా మారుతున్నది. రాజకీయంగా, సున్నితమైన అంశాల్లో ఫిల్టర్ లేని సమాధానాల కారణంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# మసి పూసి మారేడు కాయ చేస్తే నిజాలు దాగవు..

(మొదటి తరువాయి)

ప్రాజెక్టును పడావు పెట్టారని.. ఇప్పుడు మేడిగడ్డను పండబెడుతున్నరని మండిపడ్డారు. రైతు ప్రయోజనాల కంటే మీకు రాజకీయ ప్రయోజనాలే ఎక్కువా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాల కంటే ఆంధ్రాకు నీళ్ల తరలించడంపైనే దృష్టి పెట్టారని.. మేడిగడ్డ బ్యారేజీ మీది నుంచి వాహనాలు అనుమతించాలని ఎన్డీఎస్ఏ నీకు చెప్పిందా? అని నిలదీశారు. కూలిందని చెప్పుకుంటూనే ఎందుకు రాకపోకలు అనుమతిస్తున్నారని.. ఏ నిపుణుల కమిటీ చెప్పింది రేవంత్ రెడ్డి? అసెంబ్లీకి నిపుణులను పిలవడం కాదు, నీ జూబ్లీ హిల్స్ ప్యాలెస్ కు నిపుణులను పిలుచుకొని ముందు ముందు.. తర్వాత సుద్దులు చెబుదువు గాని అంటూ చురకలంటించారు.జూరాల జలాశయం నికర నిల్వ సామర్థ్యం 7 టీఎంసీలు మాత్రమేనన్నారు. ఇప్పటికే బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఉమ్మడి మహబూబ్ నగర్‌లోని తదితర పట్టణాల తాగు నీటి అవసరాలు ఉన్నాయన్నారు. అదనంగా రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోసే పాలమూరు ప్రాజెక్టు భారం మోపడం సాధ్యమవుతుందా? పాలమూరు బిడ్డను అని చెప్పుకునే నీకు ఆ మాత్రం తెల్వదా రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు. కృష్ణా జలాల్లో 299:512 వాటాకు రాష్ట్రం ఏర్పడక ముందే ఒప్పుకొని మరణ శాసనం రాసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆనాటి కాంగ్రెస్ చేసిన తప్పుకు తెలంగాణ ఇప్పటికీ శిక్ష అనుభవిస్తున్నదని.. సెక్షన్ 3 సాధించింది కేసీఆర్ అని గుర్తు చేశారు. ట్రిబ్యునల్ ముందు 573 టీఎంసీలకు అఫిడవిట్ ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమని.. అబద్దాలను అందంగా చెప్పే రేవంత్ రెడ్డి.. ఎవర్ని కొరడా దెబ్బలు కొట్టాలె? ద్రోహం చేసింది ఎవరు.. కొరడా దెబ్బలు తినాల్సింది ఎవరు? అని నిలదీశారు. 50 ఏండ్లు తెలంగాణ నీటి హక్కులను కాలరాసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలె.. గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను ఆంధ్రాకు అప్పజెప్పిన కాంగ్రెస్ నాయకులను కొరడా దెబ్బలు కొట్టాలె అన్నారు. కృష్ణా నీళ్లను పోతిరెడ్డి ద్వారా రాయలసీమకు తరలిస్తుంటే హారతులు పట్టిన ఆనాటి కాంగ్రెస్ మంత్రులను కొట్టాలెనన్నారు. బనకచర్ల ద్వారా ఏపీకి గోదావరి, కృష్ణా నీళ్లను దారాదత్తం చేసేందుకు కుట్రలు చేస్తున్న నిన్ను కొరడా దెబ్బలు కొట్టాలె రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార భవన్‌లో అధికారికంగా నిర్వహించిన నేటి సమావేశానికి మీ పార్టీ ప్రజాప్రతినిధులను, పార్టీ ఫిరాయించిన ప్రజా ప్రతినిధులను మాత్రమే ఆహ్వానించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. ఇరిగేషన్‌పై చర్చకు రా అంటూ రంకెలు వేసే రేవంత్ రెడ్డి.. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎందుకు పిలవలేదు ప్రశ్నించారు.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం

(మొదటి తరువాయి)


పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

(మొదటి తరువాయి)

రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పరువు తీసుకున్న పాకిస్తాన్..!



(మొదటి తరువాయి)

విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ ఖర్ ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ జరిపిన వైమానిక దాడుల్లో మరణించిన ఉగ్రవాదులకు అంత్యక్రియల్లో పాల్గొన్న లష్కర్ ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ ఉగ్రవాది కాదని.. ఆయన సామాన్యుడని హీనా రబ్బానీ ఖర్ అల్ జజీరాతో ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.జర్నలిస్ట్ లష్కర్ ఎ తోయిబా ఉగ్రవాది హాఫీజ్ సయీద్ సన్నిహితుడు అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియల్లో ప్రార్థనలు చేస్తున్న దృశ్యాలు, ఆయన వెనుక పాక్ సైన్యం, పోలీస్ ఉన్నతాధికారులు ఉన్న చిత్రాలను ఆమెకు చూపించారు. సదరు వ్యక్తి అమెరికా ప్రకటించిన ఉగ్రవాది అంటూ జర్నలిస్ట్ పేర్కొన్నారు. దీనికి హీనా రబ్బాని స్పందిస్తూ.. అంతర్జాతీయ ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ కాదని.. పాక్‌కు చెందిన సామాన్య వ్యక్తి అని తెలిపారు. పాకిస్తాన్‌లో లక్షలాది మంది అబ్దుల్ రవూఫ్‌లు ఉన్నారని.. తాను పూర్తి అధికారంతో ఈ విషయాన్ని చెబుతున్నానన్నారు. పాక్ సైన్యం స్వయంగా విలేకరుల సమావేశం నిర్వహించిందని.. ఆ వ్యక్తి ఉగ్రవాది కాదంటూ సైన్యం ఖండించలేదని జర్నలిస్ట్ గుర్తు చేశారు. పాక్ సైన్యం చిత్రంలో కనిపించిన వ్యక్తి నేషనల్ ఐడీని సైతం చూపించారు. అమెరికా ప్రకటించిన ఉగ్రవాది ఐడీతో సరిపోయిందని చెప్పగా.. హీనా రబ్బాని ముఖం ఒక్కసారిగా పాలిపోయింది. ఆమెకు చెప్పాలో తెలియక పాత విషయాలనే చెప్పుకురావడం గమనార్హం. ఆధారాలతో సహా ఉగ్రవాది గురించి బయటపెట్టడంతో షాక్‌కు గురయ్యారు. అమెరికా ప్రకటించిన ఉగ్రవాది ఫొటోలో కనిపించిన వ్యక్తి కాదంటూ సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. దాంతో పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదులకు మద్దతు ప్రకటిస్తుందనే విషయం మరోసారి తేలిపోయింది.

## 2025 జూలై 10, గురువారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
పౌర్ణమి: జూలై 9 సా. 6:06 నుంచి
జూలై 10 సా. 4:40 వరకు
ఒక్కాదశి: జూలై 10 సా. 4:40 నుంచి
జూలై 11 సా. 3:05 వరకు
నక్షత్రం
పూర్వాషాఢ: జూలై 9 ఉ. 10:09 నుంచి జూలై 10 ఉ. 9:05 వరకు
ఉత్తరాషాఢ: జూలై 10 ఉ. 9:05 నుంచి జూలై 11 ఉ. 8:03 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:16 - 5:03
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 - 12:49
అశుభ సమయాలు
రాహుకాలం: మ. 12:19 1:55
యమగండం: ఉ. 7:30 - 9:05
దుర్ముహూర్తం: ఉ. 11:01 -11:53
వర్జ్యం: ఉ. 8:05- 9:53

## "నేను నా మొక్క" కార్యక్రమంతో పాఠశాలలో పచ్చదనం



మానకొండూర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "నేను నా మొక్క" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో పచ్చదనం పట్ల ఆసక్తి, కూరగాయల సాగుపై అవగాహన పెంచే లక్ష్యంతో ప్రతి విద్యార్థికి టమాట, వంకాయ మొక్కలు, అలాగే సొరకాయ, బీరకాయ, అలీసెంత, బెండకాయ, పాలకూర విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నలుమాసు సుదర్శన్ మాట్లాడుతూ, "ఇంటింటా మొక్కల సంరక్షణ పూర్వకాలపు సంప్రదాయాన్ని తిరిగి స్థాపించాలి. విద్యార్థులు తల్లిదండ్రుల సహకారంతో మొక్కలు నాటి పెంచాలి. బయాలజీ ప్రాజెక్ట్ వర్క్‌గా మార్కులు కూడా ఇవ్వబడతాయి" అని తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయురాలు కొండ శైలజ మాట్లాడుతూ, గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, ఈ ఏడాది మరింత ఉత్సాహంగా కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూడం శ్రీనివాస్, వి. జయేందర్ రెడ్డి, కూర శ్రీనివాస్, కోటగిరి వీరాచారి, ఎర్రం రాజు మమత, కారంపూడి శ్రీవాణి, ఆదుర్తి శైలజ, జైపాల్ రెడ్డి, దీకొండ వీరన్న, ఆకుల మురళీకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చౌలపల్లిలో వీధి కుక్కల వీరంగం..

● 25 గొర్రెల మృత్యువాత..



కేశంపేట, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున వీధి కుక్కలు వీరంగం సృష్టించాయి. 15కు పైగా వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేసి 25 వరకు గొర్రెలు, గొర్రెపిల్లలను చంపి తిన్నాయి. స్థానికులు, బాధితుని కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎలిగపల్లి కృష్ణయ్య గొర్రెల పెంపకంతో జీవనోపాధి పొందుతున్నాడు. రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలంలో గొర్రెల మందను నిలిపి ఇంటికి వచ్చి భోజన అనంతరం గొర్రెల మంద వద్దకు వచ్చి నిద్రకు ఉపక్రమించాడన్నారు. తెల్లవారుజామున 3 గంటలకు లేచి చూడగా గొర్రెలు మృత్యువాత పడి కనిపించాయని, దీంతో కంగారుపడి పరిశీలించగా గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేశాయని గుర్తించాడన్నారు. మృతి చెందిన గొర్రెల విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని ప్రభుత్వం స్పందించి బాధితున్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సమీపంలోని కోళ్ల ఫారాల్లో మృతి చెందిన కోళ్లను యజమానులు బ్రిడ్జి సమీపంలో పారవేస్తారని, మృతిచెందిన కోళ్లను తినడం అలవాటు చేసుకున్న కుక్కలు గొర్రెల మంద పై దాడి చేస్తాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు..

## విత్తనోత్పత్తిలో దేశానికే తెలంగాణ మార్గదర్శి

●రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి



హైదరాబాద్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ రాష్ట్రం విత్తనోత్పత్తిలో దేశానికే మార్గదర్శకంగా నిలుస్తోందని రైతు కమిషన్ చైర్మన్ ఎం. కొదండరెడ్డి పేర్కొన్నారు. బీఆర్కే భవన్‌లో రైతు కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, గడుగు గంగాధర్, భవానీ రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో పండుతున్న విత్తనాల్లో 60 శాతం తెలంగాణ నుంచే వస్తున్నాయని, ఇవి ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో మొక్కజొన్న, వరి, పత్తి విత్తనోత్పత్తి అధికంగా జరుగుతోందని వివరించిన ఆయన, గత పదేళ్ల కాలంలో విత్తన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రైతు సంక్షేమ పాలనకు ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగంగా రైతు కమిషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. పంజాబ్‌లో రైతులకు మాత్రమే కమిషన్ ఉండగా, తెలంగాణలో వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం ప్రత్యేకంగా రైతు కమిషన్ ఏర్పాటు చేయడం విశేషమని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనోత్పత్తిలో జరిగిన మోసాలపై కమిషన్ తక్షణమే స్పందించి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపిందని, 671 మంది రైతులకు ?4 కోట్ల నష్టపరిహారం అందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. మల్టీనేషనల్ కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించిన దాఖలాలు దేశంలో ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. విత్తన కంపెనీలను కట్టడి చేయడానికి త్వరలో విత్తన చట్టం తీసుకురానున్నామని, వైఎస్ హయాంలో పత్తి విత్తన చట్టం తెచ్చిన ఘనత తమదేనని గుర్తుచేశారు. త్వరలో రాష్ట్రంలో మళ్లీ ఆదర్శ రైతు వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామానికి ఒక ఆదర్శ రైతు ఉండేలా వ్యవస్థను రూపొందిస్తున్నామని, ఎంపికను అగ్రికల్చర్ అధికారులు గ్రామాల్లో పర్యటించి చేపడతారని తెలిపారు. ఎంపికైన ఆదర్శ రైతులకు ప్రభుత్వం గౌరవం కల్పిస్తుందని, కానీ గౌరవ వేతనం ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు వారి చేతుల మీదుగా అమలవుతాయని వివరించారు. ఎరువుల కేటాయింపుల్లో కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతోందని మండిపడ్డారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా, ఇతర ఎరువుల కేటాయింపుల్లో కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఎరువుల కోసం ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కేంద్రం ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఆర్థిక సాయం చేయాలని సూచించారు. జన్యు మార్పిడి వ్యవసాయాన్ని ప్రమాదంలోకి నెట్టుతోందని, ప్రపంచాన్ని కొన్ని కంపెనీలు గుప్పిట్లో పెట్టుకునే కుట్రగా అభివర్ణించారు. బియ్యంలో జన్యు మార్పిడికి కేంద్రం అనుకూలంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యతిరేకంగా లేఖ రాశామని తెలిపారు. మన్మోహన్ సింగ్ హయాంలో వంకాయ విషయంలో జన్యు మార్పిడిని వ్యతిరేకించడంతో కేంద్రం వెనక్కి తగ్గిందని గుర్తుచేశారు. రైతు కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి మాట్లాడుతూ, ములుగు జిల్లాలో నష్టపరిహారం ఇప్పించడంలో రైతు కమిషన్ కృషి అపూర్వమని, దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని పేర్కొన్నారు. గిరిజన రైతుల్లో సంతోషం చూసి ఆనందించామని, తెలంగాణలో ఏ రైతుకు కష్టం వచ్చినా రైతు కమిషన్ ఎప్పటికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ నాయకురాలు కాంగ్రెస్‌లో చేరిక



కుత్బుల్లాపూర్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ నాయకురాలు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ కార్యదర్శిగా పనిచేసిన అలివేలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ఆమెకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ – "తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో గ్రామ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు కాంగ్రెస్ బలోపేతం అవుతోంది. రాహుల్ గాంధీ పిలుపు మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా భారీ చేరికలు జరుగుతున్నాయి" అని తెలిపారు. కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో త్వరలోనే మరిన్ని చేరికలు ఉండబోతున్నాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో అలివేలు, సంగీత, శోభా, సుమిత, పార్వతీ, వరలక్ష్మీ, శిరీష, స్వప్న, కళ్యాణి, విజయతో పాటు 132 డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దామరచర్లలో సార్వత్రిక సమ్మె

● కార్మికుల హక్కుల పరిరక్షణకు గళం



దామరచర్ల, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ రోజు దామరచర్లలో సార్వత్రిక సమ్మె కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్మిక, కర్షక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా జరిగిన ఈ నిరసన కార్యక్రమం మోదీ ప్రభుత్వ పనితీరుపై విమర్శలకు వేదికైంది. సిపీఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ %–% "నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల జీవితాలను అస్థిరంగా చేస్తాయి. ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగాల భద్రత మసకబారుతోంది. సమాన పనికి సమాన వేతనం వంటి ప్రాథమిక హక్కుల్ని కాలరాస్తున్నారు. వీటికి ప్రతిఘటించాల్సిన అవసరం మనందరికీ ఉంది" అని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపీఎం కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్, సిపీఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి, సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య, గజ్జల లక్ష్మీ నరసింహ రెడ్డి, ప్రజా సంఘాల ప్రతినిధులు ఎర్రనాయక్, దయానంద్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు కెసిఆర్, ఎంపీ వద్దిరాజు పరామర్శ

**హైదరాబాద్,జూలై 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాతృమూర్తిని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావును తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు పరామర్శించారు. కాంతారావు తల్లి లక్ష్మీనర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి కాంతారావు స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం చేరుకుని ఆయన్ను పరామర్శించారు. అలాగే, ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ కు ఫోన్ చేసి కాంతారావుతో మాట్లాడించారు, లక్ష్మీనర్సమ్మ మృతి పట్ల కేసీఆర్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు, సంతాపం వెలిబుచ్చారు. మనోస్థైర్యంతో ఉండాలని కాంతారావును కేసీఆర్ ఓదార్చారు, ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కేసీఆర్, రవిచంద్రలు ఆకాంక్షించారు.



## కల్వకుర్తిలో కంటి వెలుగులు

● సుంకిరెడ్డి ఉచిత వైద్య శిబిరం సేవలతో ప్రజల్లో ఆనందం





**కల్వకుర్తి, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. టాస్క్- సీవోవో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయ వైద్య బృందం ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తోంది. ఐదు రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ శిబిరాన్ని ఇప్పటివరకు 4000 మందికి పైగా సందర్శించగా, 2900 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 155 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేయగా, 1550 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఐదవ రోజు మాత్రమే 1000 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 700 మందికి పరీక్షలు నిర్వహించి, 35 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఒక వ్యక్తి చూపు ఒక కుటుంబానికి వెలుగును నింపుతుంది. కంటి వైద్యం ఖర్చుతో కూడుకున్నది కావడంతో పేద కుటుంబాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అందుకే ప్రతి మండలంలో శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రతి పేదవాడికి కంటి సమస్య పరిష్కారం కల్పించడమే మా లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ డా. అలెక్స్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, శ్రీపతి, శేఖర్, రాఘవెంధర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం దేశవ్యాప్తంగా గళమెత్తిన కార్మికులు



**హైదరాబాద్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతంగా ముగిసింది. కార్మిక సంఘాల పిలుపు మేరకు వేలాది మంది కార్మికులు, మహిళలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమ్మెకు హైదరాబాద్ నగరంలో విశేష స్పందన లభించింది. సుందరయ్య పార్క్ నుంచి ఇంద్ర పార్క్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పాల్గొని కార్మికుల హక్కుల పరిరక్షణపై గళమెత్తారు. "కార్మికుల జీవితాలను అస్థిరతకు గురిచేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్లను తీసుకొస్తోంది. కార్మిక వర్గాన్ని మోసం చేసే ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలి. లేదంటే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతాం" అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల కస్టర్ కమిటీ, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



**అచ్చంపేట, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేటలో జాతీయ విద్యార్థి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సత్త లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌదిక్ ప్రముఖ కట్ట ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏబీవీపీ 1949లో ఢిల్లీ యూనివర్సిటీలో ప్రారంభమై నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగింది. విద్యా సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమాలు చేస్తూ, దేశం కోసం త్యాగాలకు వెనుకాడని విద్యార్థి సంఘం ఇది" అని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమం, అస్సాంలో చొరబాటుదారులపై పోరాటం, ఆర్టికల్ 370 రద్దు, విద్యా జాతీయీకరణ, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమాలు వంటి అనేక ఘట్టాలను ఆయన గుర్తుచేశారు. "మాతృభూమికి సేవ చేయడం విద్యార్థులుగా మన అందరి బాధ్యత" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్తల శంతన్, కన్వీనర్ అనిల్, గణేష్, విజయ్, శ్రీకాంత్, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడులు రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

● సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



**కల్వకుర్తి, జూలై 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వడంతో కల్వకుర్తి పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాలైనటువంటి ఎల్ఐసి భవన నిర్మాణ కార్మిక సంఘం ,ఆర్టీసీ ,ఎస్ డబ్ల్యూ ఎఫ్ హమాలీ, అంగన్వాడి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ,హాస్టల్ వర్కర్స్, మిడ్ డే మీల్స్, మున్సిపల్ వర్కర్స్ మరియు తదితర కార్మిక సంఘాలన్నీ కల్వకుర్తి పట్టణంలో విధులు బహిష్కరించి సమ్మెలో భాగంగా ఎమ్మార్వో కార్యాలయం ముందు టెంట్ వేసుకొని ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ సమ్మెకు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ బందుకు పిలిపినస్తూ సమ్మెకు మద్దతు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయ సంఘం ఇతర ప్రజా సంఘాలన్నీ మద్దతు తెలిపారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర మతోన్మాద బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని 1991 తర్వాత దేశంలో అమలు జరిపిన నూతన ఆర్థిక విధానాలు ముఖ్యంగా 2014 సంవత్సరం తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతం గా అమలు చేస్తూ పెట్టుబడిదారులు కాంట్రాక్టర్లు ప్రయోజనాలు లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకే ఈ నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని వెంటనే రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లు కాంట్రాక్టు ఎంప్లాయిస్ అందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని అదేవిధంగా వారిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఒకవైపు సమ్మెకు మద్దతు ఇస్తూనే రోజుకు 10 గంటలు పని చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను దొడ్డి దారిన కార్మిక శాఖ చే జీవో విడుదల చేయించిందని ఆ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో కార్మిక వర్గంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఐసిఈయు- కల్వకుర్తి బ్రాంచ్ కమిటీ కార్యదర్శి లక్షణాచారి ,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలయ్య అంగన్వాడి కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు జానకమ్మ, ఉపాధ్యక్షురాలు శోభవతి, అలివేల, రైస్ మిల్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, నాయకురాలు సూర్య కళ, రఫిక, మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం నాయకురాలు శాంతమ్మ, నిర్మల, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్, శంకర్ ,పరశురాములు ,మునిసిపల్ యూనియన్ నాయకులు శ్రీశైలం, రమేష్, శ్రీనివాసులు ,చంద్రయ్య, వివోఏల సంఘం నాయకులు అంజయ్య, ఆర్టీసీ SWF నాయకులు దేవయ్య, రాజబాబు, పరిపూర్ణం, మరియు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి. బాల్రెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ. మల్లయ్య, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి. ఆంజనేయులు, సిఐటియు వంగూరు మండల కార్యదర్శి శివరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బోల్లెజగన్, తెలంగాణ ఉద్యమ నాయకులు కాన్గుల జంగయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మేకల కృష్ణయ్య, నవ తెలంగాణ యాడ్స్ డివిజన్ ఇంచార్జి లక్క పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే కసిరెడ్డి

●189 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన



**కల్వకుర్తి, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి నియోజకవర్గంలో ఈ నెల 11న రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు సభ్యుడు మల్లురవి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పీసీబీ సభ్యులు బాలాజీ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొట్ర గేట్ నుంచి కల్వకుర్తి వరకు నాలుగు వరుసల రహదారి, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, వెల్దండ -సిరసనగండ్ల, కొట్ర తండా -తలకొండపల్లి మార్గాల్లో రెండు వరుసల రోడ్ల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. మాడుగుల మండలంలో 30 పడకల ఆసుపత్రికి భూమి పూజతో పాటు 220 మందికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, మహిళా సంఘాలకు ?6 కోట్ల బ్యాంకు రుణాల పంపిణీ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## ఆమనగల్‌లో సార్వత్రిక సమ్మెకు విశేష స్పందన



**ఆమనగల్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కార్మిక హక్కుల కోసం శ్రీశైలం జాతీయ రహదారిపై కార్మికులు, కర్షకులు భారీ ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ గాంధీ కూడలిలో జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు, 10 గంటల పని విధానం, కనీస వేతనం 26,000 అమలు చేయకపోవడం వంటి అంశాలపై నాయకులు తీవ్రంగా విమర్శించారు. "కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తే, ప్రజా సంఘాల నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు రామ్మోహన్, జర్నలిస్టుల సంఘం శంకర్, రైతు సంఘం ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య, సిపిఎం కన్వీనర్ శివశంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం, మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలు



**కల్వకుర్తి, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సౌమ్య చేతుల మీదుగా జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విద్యార్థి నాయకులు, పూర్వ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బౌదిక్ ప్రముఖ కట్ట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "1949లో ఢిల్లీ యూనివర్సిటీలో ప్రారంభమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగింది. విద్యా సమస్యల పరిష్కారంతో పాటు దేశ సేవలో నిరంతరంగా పోరాటం చేస్తోంది" అని తెలిపారు. వివిధ ఉద్యమాల్లో ఏబీవీపీ పాత్రను గుర్తుచేస్తూ, తెలంగాణ ఉద్యమం, జల ఉద్యమం, సామాజిక సమరసత కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. విద్యార్థులంతా దేశ సేవలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ, సంయుక్త కార్యదర్శులు మోహన్, హరికృష్ణ, విద్యార్థులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో వృద్ధాశ్రమం, సబ్ జైలు సందర్శించిన న్యాయ సేవ సంస్థ కార్యదర్శి



**కల్వకుర్తి, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులతో స్వయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, వంటగది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకుడు వెంకటయ్య పాల్గొన్నారు. తదుపరి ఆమె కల్వకుర్తి సబ్ జైలును సందర్శించారు. ఖైదీలతో మాట్లాడి వారికి అందుతున్న వసతులు, భోజనం మెనూ, వంటగది, బాత్రూం పరిసరాలను పరిశీలించారు. న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు న్యాయ సేవ సంస్థ తరఫున న్యాయవాదిని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో స్థలాలు కోల్పోయే బాధితులకు నష్ట పరిహారం

● బైపాస్ రోడ్డులో ఉదయపు నడక చేపట్టిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**వనపర్తి,జులై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి రోడ్డు నిర్మాణంలో స్థలాలు కోల్పోయే బాధితులకు నష్ట పరిహారం అందిస్తామని వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి నాగవరం బైపాస్ కొత్తకోట రోడ్డు నుంచి వైటిసి బిల్డింగ్, మెడికల్ కాలేజ్ మీదుగా పాలకేంద్రం పెబ్బేర్ రోడ్డు వరకు నిర్మించే బైపాస్ రోడ్డును బుధవారం వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి ఉదయపు నడక చేపట్టారు.అనంతరం బైపాస్ రోడ్డు స్థల సమస్య గురించి సర్వేయర్ ను అడిగి తెలుసుకున్నారు.సానుకూలంగా స్పందించిన బాధితులు రోడ్డు నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి

● జిల్లా కార్మికుల సంఘాల కార్యదర్శి మల్లేశం



**మనోహరాబాద్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో అన్ని రంగాల కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్మిక సంఘాల కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్ లను ప్రతిపాధించిన 10 గం॥ల పని దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో. 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గం అని మండిపడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ దుకాణాలు మరియు స్థాపనల చట్టం, 1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గం ల పని దినాన్ని 10 గం లకు పెంచుతూ జులై 5న జి.వో.282 విడుదల చేసి, 10 గంటల పని దినాన్ని చట్టబద్దం చేసిందని, ఈ జి.వో పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడింది. ఈ జి.వో అమలైతే కార్మికులు తీవ్ర శ్రమ దోపిడికి గురౌతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ కార్మికుల కార్యదర్శి ఆసిఫ్ మరియు అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

చెట్టు = అమ్మ,
చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

చెత్త ఎలా రోగంగా మారుతుంది:
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.
"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నేత



**షాద్ నగర్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో నైపుణ్యాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమగ్రంగా చర్చించినట్లు సమాచారం.

# చారిత్రాత్మకమైన కట్టడాలను కాపాడుకోవాలి.

● రాజమహల్ (పాలిటెక్నిక్ కళాశాలను) చూసి ఆశ్చర్యచకితులైన కలెక్టర్.
● భవిష్యత్ తరాల కొరకు చారిత్రాత్మక కట్టడాలను కాపాడుకోవాలి.
● వెంటనే భవనం మొత్తం శుభ్రం చేయించండి.
● జిల్లా ఇన్చార్జి కలెక్టర్, మహబూబ్నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి .



**వనపర్తి, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి పట్టణంలోని చారిత్రాత్మకమైన కృష్ణ దేవరావు భవనానికి మరమ్మతులు చేయించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అన్నారు. బుధవారం పట్టణంలోని కృష్ణ దేవరావు భవనం కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు.చారిత్రాత్మక కట్టడాన్ని పరిశీలించిన కలెక్టర్ చాలా అద్భుతంగా ఉందని, నిర్మాణంలో వాడిన కట్టెలు, టైల్స్, రాజ భవన నిర్మాణాన్ని చూసి ఆశ్చర్యచకితులయ్యారు. ఇంత మంచి చారిత్రాత్మక కట్టడాన్ని భవిష్యతు తరాల కొరకు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవనం మొత్తం శుభ్రం చేయకుండా నిర్వహణ గాలికి వదిలేయడం సరికాదని, మొత్తం భవనం శుభ్రం చేయించాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. రాజావారి భవనం ప్రాశస్త్యంతో పాటు పాలిటెక్నిక్ కళాశాల లైబ్రరీ, తరగతి గదులు, మెట్ల బావిని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, భవన ట్రస్ట్ మేనేజర్, గంధం నాగరాజు కలెక్టర్ ను చూపించి వివరించారు. 1885లో నిర్మించిన ఈ భవనాన్ని రాజా రామేశ్వర రావు 1959లో అప్పటి భారత ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి ప్రారంభోత్సవం చేశారని కలెక్టర్ కు కళాశాల సిబ్బంది వివరించారు.

# తూప్రాన్‌లో విద్యుత్ ఉద్యోగుల నిరసన




**తూప్రాన్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విద్యుత్ రంగ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఎన్సీసీఓఈఈఈ పిలుపు మేరకు తూప్రాన్ డివిజన్ విద్యుత్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు పని బహిష్కరణ చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. "వర్క్ బాయ్‌కాట్ & హెూల్డ్ డెమాన్స్ట్రేషన్" అనే నినాదంతో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎడిఈ శ్రీనివాస్, ఏఈలు వెంకటేష్, పెంట్య నాయక్, మనోహర్, శ్రీధర్ రెడ్డి, సద్దుల్లా తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా కొనసాగించాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తక్షణంగా స్పందించాలని వారు కోరారు.

# డింపుల్ డ్రీమ్స్ టీం ను అభినందించిన మంత్రి సీతక్క




**హైదరాబాద్,జూలై 09(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డింపుల్ డ్రీమ్స్ పతాకంపై శ్రీను ముదిరాజ్ రచన – స్వరకల్పన చేసిన డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ అనే పాటను తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క డింపుల్ డ్రీమ్స్ టీం ను అభినందిస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం చేయూతగా డింపుల్ డ్రీమ్ టీం అంతా తమవంతు బాధ్యతగా భావించి యువత డ్రగ్స్ అనే మహమ్మారి భారిన పడకుండా, యువత మేల్కొనడానికి తమ వంతుగా యువతకు అవగాహన కోసం నడుము కట్టి ముందుకు టీం అందరిని మంత్రి సంతోషం వ్యక్తపరుస్తూ అభినందించడం జరిగినది. ఇందులో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొనడం జరిగినది . ఈకార్యక్రమంలో వీరబొమ్మల శ్రీనివాస్ గుప్త, గౌరోజు శ్రీనివాస్ చారి, నక్క బాలరాజ్ యాదవ్, విజయ్ కుమార్, లిఖిత శ్రీ, తేజ శివరాం, హర్షిత, సందీప్, విష్ణుమరియు దర్శక నిర్మాత శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి..

**మందమర్రి జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని టీబీజీకేఎస్ నాయకులు జె రవీందర్ పేర్కొన్నారు. బుధవారం జేఏసీ లో భాగంగా దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా మార్చిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు కోడ్లతో కార్మిక ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని కార్మికులపై పని భారం పెరుగుతుందని వేతనాల్లో వ్యత్యాసం ఏర్పడుతుందని పని భద్రత ఉండదని కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సమస్యలకు కొమ్ముకాస్తుందని విమర్శించారు.రాబోయే రోజుల్లో కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయని కార్మికులు దీనిని గమనించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరారెడ్డి,కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య.



**మనోహరాబాద్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మద్యానికి బానిసై అప్పులు తీర్చలేక యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మనోహరాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే పోలీస్ పండరీ కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన డప్పు ప్రవీణ్ (25) యొక్క తండ్రి చంద్రయ్య గత రెండు నెలల క్రితం మరణించారు. దీంతో ఇంట్లో తల్లి కుమారుడు ఉంటారు. గతంలో గ్రామంలో కూడా చాలా సార్లు వాటర్ ట్యాంక్ ఎక్కి చనిపోతానని కుటుంబీకులను భయపెట్టేవాడని తెలిపారు. ప్రవీణ్ మద్యానికి బానిసై చేసిన అప్పులు తీర్చలేక జూలైగా తిరిగేవాడు. దీంతో బుధవారం ఉదయం మద్యం సేవించి చేసిన అప్పులు తీర్చలేక కూచారం శివారు పరిధిలోని రైల్వే ట్రాక్ వద్ద పట్టాలపై పడుకున్నాడు. అటువైపుగా వచ్చినా గుర్తుతెలియని రైలు ప్రవీణ్ పై నుండి వెళ్లడంతో తల మొండెం వేరుగా కావడం జరిగింది. దీంతో విషయం తెలుసుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అఖిల భారత సమ్మెలో పాల్గొన్న నడికుడ శివ

**మహేశ్వరం,జులై 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అఖిల భారత సార్వత్రిక సమ్మెను ఏఐటీయూసీ, ఐఎన్ టి యు సి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం, మహేశ్వరం ఎలక్ట్రానిక్స్ పార్క్, ఐడియల్ మంకల్, ఫ్యాబ్ సిటీ, తుక్కుగూడ, హార్డ్వే పార్క్, ,లలో ప్రదర్శన, సభలు, బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 44 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు అప్పచెప్పుతున్నాడని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన




తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని పేదరికం పెరిగిపోతుందని రైతుల ఆకలి చావులు ఆగటం లేదని మరి దేశం ఎలా వెలిగిపోతుందో మోడీ గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గ ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేసిన కార్మికులకు కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని , స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని రాత్రిపూట మహిళలకు విధులను చేయించకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగ కార్పొరేషన్ను పునరుద్ధరించాలని కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజు, ఐఎన్టియుసి నాయకులు శివ, ఏఐటియుసి నాయకులు ఎన్ యాదగిరి, పి దేవేంద్ర, బ్రహ్మాచారి, చంద్రశేఖర్, బిక్షపతి, తేజ, రామకృష్ణ, వెంకటేష్, నరసింహ యాదయ్య మోహన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ హయాంలో కార్మికులకు గుర్తింపు లేకపోవడం విచారకరం


- దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**బడంగ్పేట్,జులై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆమెతో మెప్మా సిబ్బంది మాట్లాడుతూ "గత ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మా వేతనాల్లో కొంత మెరుగుదల ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో మాకు ఎలాంటి గుర్తింపు లేదని మమ్మల్ని అన్ని రకాల పనులు చేయించుకుంటూ, ఎటువంటి అదనపు వేతనం ఇవ్వకుండా, గతంలో



ఇచ్చిన వేతనాలు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ప్రధానంగా చేసిన డిమాండ్లు: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి సమాన పనికి సమాన వేతనం కల్పించాలి కనీస వేతనం 26,000గా నిర్ణయించాలి రైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి నిత్యావసర ధరలను నియంత్రించాలి ఆర్పీలకు జి.ఓ. 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి రద్దయిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి ఈ సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే గమనించి, "మీ న్యాయమైన డిమాండ్లకు నేను పూర్తిగా మద్దతుగా నిలుస్తాను. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాను. మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన నిలబడి పోరాడతాను" అంటూ భరోసా కల్పించారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మొరేషన్ సిబ్బంది, మెప్మా ఉద్యోగులు, ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చొప్పదండి ఆరోగ్య కేంద్రంలో అధికారుల ఆకస్మిక తనిఖీ



**చొప్పదండి, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రాజగోపాల్ రావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులు, పరిశుభ్రత, మందుల నిల్వలు, వంటగది, ప్రసూతి గది, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల అమలును పరిశీలించారు. అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత మందుల పంపిణీపై చార్ట్‌ను పరిశీలించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులు 100% స్క్రీనింగ్‌తో పూర్తి చేయాలని, సాధారణ ప్రసవాల కోసం గర్భిణులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్, డాక్టర్ సన జవేరియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# ఎంపీటీసీ స్థానాల పెంపు కోరుతూ వినతి




**కమాన్‌పూర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కమాన్‌పూర్ మండలంలోని ఎంపీటీసీ స్థానాలను 12కు పెంచాలని బీఆర్ఎస్ నాయకులు బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మీమల్లు ఎంపీడీవో జి.లలితకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం 9 గ్రామపంచాయతీలకు 7 ఎంపీటీసీ స్థానాలే ఉండగా, జనాభా పెరుగుదల, ప్రజల అవసరాల దృష్ట్యా స్థానాల సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలాబోయిన రాంమూర్తి, తోట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "పర్వతాపూర్ మైసమ్మ "తల్లిని దర్శించుకున్న సేవాభూషణ్ అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్.

**మహబూబ్ నగర్,జూలై 09(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి సంవత్సరము అమ్మవారిని ఆషాడంలో మాత్రం తప్పనిసరిగా కుటుంబసమేతముగా వచ్చి అలాగే అక్కడ వున్న నాగుల పుట్టకు పాలుపోసి అక్కడ పూజ చేసాక,అమ్మవారికి కుంకమార్చనతో పూజా కార్యక్రమాలు పూర్తి అయ్యాక పూజారి ఆశీర్వాదంతో తీర్థప్రసాదాలు తీసుకున్నాక,మా ఇంటి నుంచి తీసుకువెళ్లిన భోజనమును స్వీకరించడం గత కొన్ని



సంవత్సరములనుండి జరుగుతున్నది.ఇక ఇక్కడ ప్రత్యేకంగా భక్తులు అమ్మవారికి కుటుంబసమేతముగా వచ్చి ఒడిబియ్యము, బోనముల ను సమర్పిస్తుంటారు. ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో ఈ ఆలయం వున్నది, ఆదివారంనాడు అధికంగా భక్తులు



వస్తువుంటారని ఇక్కడి వారు చెప్పినట్లు తెలిపారు. అంతేగాక అక్కడ వున్న కొందరికి అన్న ప్రసాదము మరియు కోతులకు చిరుధాన్యలను అందించినట్లు రాజేంద్రప్రసాద్ తెలిపారు.

# మనోహరాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**మనోహరాబాద్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. విద్యార్థుల విద్యా పురోగతిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ సమావేశంలో హిందీ టీచర్ విద్యార్థులకు వర్క్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్.ఎం కృపాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సమావేశం ద్వారా గుర్తు చేశారు.

# తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**వెల్దండ, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చెదురుపల్లి గ్రామంలో ఇంటి వద్ద నుంచి తప్పిపోయిన మూడేళ్ల బాలుడు రిత్విక్ ఆచూకీ కోసం వెల్దండ పోలీసులు అప్రమత్తమయ్యారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్పీ ఆదేశాలతో కల్వకుర్తి డీఎస్పీ వెంకటరెడ్డి, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి, పోలీసు సిబ్బంది గ్రామంలో అనుమానాస్పద ప్రదేశాలను గాలించి బాలుడిని గుర్తించారు. మూడున్నర గంటల వ్యవధిలోనే బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు, వారి స్పందనకు ప్రజలు ప్రశంసలు కురిపించారు. బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీగా రెడ్డి గళ్ళ అజయ్



**మహేశ్వరం,జులై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ... ఐఎన్టియుసి మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ గా సర్దార్ నగర్ గ్రామానికి చెందిన రెడ్డిగళ్ల అజయ్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి మహేశ్వరం కానిస్టెన్సి ఐఎన్టియుసి ప్రెసిడెంట్ నడికుడ శివ మరియు జెల్పల్లి మున్సిపల్ ఐఎన్టియుసి ప్రెసిడెంట్ చింతకింది నవీన్ గౌడ్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఐఎన్టియుసి ప్రెసిడెంట్ దానిని హెరాల్డ్ రాజ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాక్టర్ విజయ్ దేవరకొండపై జాతీయ ఎస్టీ కమిషన్ సీరియస్

**జులై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూఢిల్లీ ప్రతినిధి**
జాతీయ ఎస్టీ కమిషన్ ఎదుట గిరిజన సంఘాల నాయకులు బుధవారం డిల్లీ లో హాజరయ్యారు.ట్రైబల్ కమ్యూనిటీని పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చిన విజయ్ దేవరకొండపై ఇప్పటివరకు కేవలం నామమాత్రంగా మాత్రమే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిఆయనను అరెస్ట్ చేయకపోవడంపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు గౌరవనీయులు హుస్సేన్ నాయక్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు తక్షణమే విజయ్ దేవరకొండను అరెస్ట్ చేయాలని,సంబంధిత శాఖ (డిపార్ట్‌మెంట్) ఎలా పనిచేస్తుందో అర్థం కావడంలేదని వ్యాఖ్యానించారు.

# సిరిసిల్లలో ఘనంగా పోచమ్మ, మైసమ్మ బోనాల పండుగ



**రాజన్న సిరిసిల్ల, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీ వెంకటేశ్వర పండ్లు, కూరగాయల ఉత్పత్తి మరియు విక్రయదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ, మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. స్థానికంగా భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, సంఘ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 20 వేల సైకిళ్ల పంపిణీ






**కరీంనగర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ స్టేడియంలో పదో తరగతి విద్యార్థులకు 20 వేల సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సైకిళ్లు సీఎస్సార్ ఫండ్స్ ద్వారా స్వయంగా కొనుగోలు చేసి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దశలవారీగా అందజేస్తున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "పేదరికంలో పెరిగిన విద్యార్థిగా నేనూ ఎన్నో కష్టాలు అనుభవించాను. అదే అనుభవంతో, మోదీ గారి స్ఫూర్తితో విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్నాను. త్వరలో 'మోదీ కిట్స్' కూడా అందజేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మున్సిపల్ నేతలు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ "సైకిల్ విద్యార్థులకు మొదటి ఆస్తి. ఇది ఫిట్‌నెస్, స్వయం నమ్మకానికి ప్రతీక" అని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్, ఇతర అధికారులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్ పనులను పరిశీలించిన కలెక్టర్



**కరీంనగర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా తీగల వంతెన సమీపంలో నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం పరిశీలించారు. 16.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ భవనం పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగతా పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవనంలో అధునాతన సౌకర్యాలు, సీసీ కెమెరాల నెట్‌వర్క్, ట్రాఫిక్ సిగ్నల్స్ పర్యవేక్షణకు అవసరమైన సాంకేతిక వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం కమాండ్ కంట్రోల్ రూమ్ మున్సిపల్ కార్యాలయంలోని చివరి అంతస్తులో పనిచేస్తోంది. నగరంలోని 350 సీసీ కెమెరాలు, ట్రాఫిక్ వ్యవస్థను ఇక్కడినుంచే మానిటర్ చేస్తున్నారు. మున్సిపల్, పోలీస్ శాఖల సమన్వయంతో రూమ్ నిర్వహణ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వర్, మున్సిపల్ ఇంజనీర్లు లచ్చిరెడ్డి, అయూబ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదగిరి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



**తిమ్మాపూర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తిమ్మాపూర్ మండలం పర్లపల్లి, మన్నెంపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఎల్.ఎం.డీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరివేద సింగారెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కరివేద సుధాకర్ రెడ్డి, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య తదితరులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. ప్రజాపాలనకు నమ్మకంతో ముందుకు వచ్చే వారిని పార్టీ స్వాగతిస్తుంది. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ ఎంపీపీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కేంద్ర పెన్షనర్ల ధర్నా




**కరీంనగర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెకు మద్దతుగా పోస్టల్ & ఆర్ఎంఎస్ పెన్షనర్ల అసోసియేషన్ సభ్యులు కరీంనగర్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు సిజిహెచ్‌ఎస్ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, పెన్షనర్లకు రావలసిన డీఏలు విడుదల, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమాన్ని లక్ష్మీపతి, చంద్రమోహన్ రావు, ఉప్పల రామేశం, చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# బీసీ స్టడీ సర్కిల్ రహదారి సమస్యపై మంత్రి సంజయ్‌కు వినతి



**కరీంనగర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీసీ స్టడీ సర్కిల్‌కు వెళ్లే రహదారి మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి బీసీ సంఘాల నాయకులు తీసుకెళ్లారు. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఐటీ టవర్ నుంచి స్టడీ సర్కిల్ వరకు ఉన్న రహదారి బురద మయం కావడం వల్ల కోచింగ్‌కు వచ్చే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. వినతిని స్వీకరించిన మంత్రి సంజయ్ వెంటనే స్పందించి రహదారి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. "నేరుగా వచ్చి స్టడీ సర్కిల్ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాను" అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగల రవి గోపాల్, శ్రీకాంత్, మనోజ్ కుమార్, సంధ్య, మహేశ్వరి, పెంట శ్రీనివాస్, లక్ష్మణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- ఎంపీ వంశీకృష్ణ



VAMSI KRISHNA GADDAM
MEMBER OF PARLIAMENT
LOK SABHA
PEDDAPALLI CONSTITUENCY

Ph.No: 8008292924

Date: 09-07-2025

Lr. No. 706/09.07 .25/Delhi

To
The Hon'ble Minister
Ministry of Agriculture and Farmers' Welfare
Government of India
Krishi Bhavan, New Delhi – 110001.

Subject: Strong Objection to Reduction in Urea Allocation to Telangana and Unjust Diversion from RFCL – Request for Immediate Rectification

Respected sir,

I am writing to register a strong and serious objection to the unjust reduction in urea allocation to Telangana for the current Kharif season, and to seek immediate corrective action regarding the diversion of urea from Ramagundam Fertilizers and Chemicals Limited (RFCL) located in my constituency, Ramagundam, Peddapalli.

Unfair Reduction in Urea Allocation to Telangana
- For the Kharif season, Telangana requires 10.4 lakh metric tonnes of urea to meet its agricultural needs.
- In April–June 2024, Telangana was allocated 1.3 lakh tonnes, but the allocation for the same period in 2025 has been slashed to 71,773 tonnes, a reduction of over 45%.
- For July 2025, Telangana's quota has been cut from 60,000 tonnes (last year) to just 30,000 tonnes.
- Such drastic cuts in the face of a growing agrarian season are not only unjustified but endanger the livelihoods of lakhs of farmers across the state.

RFCL – Telangana's produce Denied to Telangana
- RFCL, located in Ramagundam (Peddapalli constituency), has a production capacity of 12.7 lakh metric tonnes of urea per year.
- In May 2023, RFCL produced 1.17 lakh metric tonnes of urea. Yet, only 44,701 tonnes were supplied to Telangana ,the rest was diverted to other states.
- This includes consistent diversion to states like Uttar Pradesh, which has continued to receive over 3.5 lakh tonnes per year, with no proportional reduction even this year.

Blatant Political Bias in Fertilizer Allocation
- It is deeply troubling that states governed by the BJP continue to receive full allocations or even increased quotas, while Telangana, despite being home to a major production facility, is being systematically short-changed.

Our farmers are being pushed into a crisis not due to a shortage of production, but due to a deliberate denial of their rightful share.

Our Demands
In light of the above, I urge the Hon'ble Ministry to:
1. Immediately restore Telangana's urea allocation to at least the levels of the previous year.
2. Ensure that fertilizer produced in RFCL is first distributed to Telangana, before being diverted elsewhere.
3. Adopt an equitable and transparent policy that prevents political favoritism andprioritizes local demand over political convenience.

Conclusion
Telangana's farmers are suffering, despite contributing to the national fertilizer pool through RFCL. Continued denial of their share will only lead to widespread agrarian distress and farmer protests, for which the Centre will be held accountable.

As an elected Member of Parliament from the region, I urge you to act swiftly and fairly.

With sincere regards,

Yours sincerely

Vamsi Krishna Gaddam
MP,Peddapalli Constituency.

Member of Consultative Committee for the Ministry of Heavy Industries
Member of Standing Committee - Science and Technology

33, Ferozeshah Road, New Delhi - 110001
Email: vamsi.gaddam@sansad.nic.in, Phone No: 8008292924

**పెద్దపల్లి, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ గడ్డం మండిపడ్డారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాసిన ఆయన, గతేడాది 60 వేల టన్నులుగా ఉన్న యూరియా కేటాయింపును ఈ ఏడాది కేవలం 30 వేల టన్నులకు తగ్గించడం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. రామగుండంలోని ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి చేసిన యూరియాను తెలంగాణకు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడం బాధాకరమని ఎంపీ అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కోత విధించడం రాజకీయ ప్రేరణతో కూడిన చర్యగా అభివర్ణించారు. రైతులు వర్షాకాలంలో యూరియా కోసం ఇబ్బందులు పడకుండా, గతేడాది స్థాయిలో కేటాయింపులు పునరుద్ధరించాలని, ఆర్‌ఎఫ్‌సీఎల్ ఉత్పత్తిని ముందుగా తెలంగాణకే కేటాయించాలని, రైతుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ వంశీ కేంద్రాన్ని కోరారు. తెలంగాణ రైతులకు న్యాయం జరగాలని, వారి క్షోభను కేంద్రం గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆర్థిక సమస్యలున్నా సంక్షేమం వీడం

- సొంతింటి కల సాకారం కాంగ్రెస్ తోనే సాధ్యం
- జాగలేనోళ్లకు నివేశన స్థలాలిస్తాం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిమ్మాపూర్ మండలం అలుగునూర్ ఆర్థిక పరమైన సమస్యలున్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని విస్మరించబోదని, ఇచ్చిన హామీల మేరకు పథకాలు అమలు చేస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు గ్రామంలో 86 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని విమర్శించారు. ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన గత పాలకులు రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచారని, సుమారు 8 లక్షల కోట్ల మేరకు అప్పులు మిగిల్చారని, వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన దయనీయ పరిస్థితి కల్పించారన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సమస్యల సాకుతో సంక్షేమాన్ని వీడబోదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అంటేనే మాటకు కట్టుబడే పార్టీ అని, ప్రజలకు ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు చేసి తీరుతుందని ఆయన తెలిపారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదలకు ఆశజూపి వారి ఆశలు అడియాశలు చేశారని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు.సొంతింట కలను సాకారం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తూ నిరుపేద సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. నివాశన స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వపరంగా స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. త్వరలోనే నివేశన స్థలాలు ఇప్పించేందుకు సత్వర చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి,కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,లక్ష్మినారాయణరెడ్డి, కాల్వ స్వప్న మల్లేశం, అయితం లావణ్య మహేష్, పి.మహేష్, దాసం నాగేందర్, తొర్తి అరవింద్, కె.కొంరయ్య
సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అల్గునూర్ గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. ఈ గ్రామానికి చెందిన ఎనిమిది మందికి 2.28 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందజేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అలాగే రూ.5 లక్షల నిధులతో పునర్నిర్మించిన ఖబరస్తాన్ ను కూడా ఆయన ప్రారంభించారు. మహాత్మానగర్ లో.ఎల్ఎండీ కాలనీలోని పంచముఖి హనుమాన్ ఆలయం నుండి మహాత్మానగర్ గ్రామ పంచాయతీ వరకు రూ.54.లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం సీసీ రోడ్డు నిర్మాణం విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా, ఆయన సానుకూలంగా స్పందించి రోడ్డుకు అవసరమైన నిధులు మంజూరు చేశారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో.. విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు




●దయచేసి మమ్మల్ని కాపాడండి.. అంటున్న విద్యార్థులు
●స్కూల్ గోడకి ట్రాన్స్ఫార్మర్ ఆనుకొని ఉండడంతో.. చిన్న పాటి గాలికి మంటలు ఎగిసిపడుతున్నయీా

**మహేశ్వరం,జులై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ గోడ పక్కన ట్రాన్స్ఫారం ఉండడంతో.. అక్కడ ఉన్న చెట్లు చిన్నపాటి గాలి రావడం తో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్న ఈ అంటూ విద్యార్థులు తెలియజేశారు అలాగే ఈ యొక్క ట్రాన్స్ఫారం స్కూల్ గోడ నుండి తరలించడం కోసం గత మూడు సంవత్సరాల క్రిందటనే పక్కన మార్చడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడం వెంటనే స్పందించి ఈ యొక్క సమస్య నుండి విద్యార్థులకు విముక్తి కల్పించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు మరియు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు కూడా దీనిపై వెంటనే స్పందించాలని కోరారు.. ఈ విషయం పైన మహేశ్వరం ఏఈ చక్రపాణి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది పరిస్థితి డేంజర్ లో ఉంది పిల్లలు చదువుకుంటారు వర్షాకాలం చెట్లు ముట్టుకున్న కరెంట్ షాట్ తగిలే అవకాశం ఉంది అంటూ ఫోన్ కాల్ చేసి చెప్పినప్పటికీ. అభి చెట్లు మాత్రం ముందుగా కొట్టిస్తాను ట్రాన్స్ఫారం అధికారులతో మాట్లాడి వెంటనే తీయిస్తానని తెలియజేయడం జరిగింది మరియు గ్రామంలో ఉన్నటువంటి హనుమాన్ దేవాలయం దగ్గర ఒక వేప చెట్టు ఉండడం వలన అక్కడ ఉన్నటువంటి నాలుగు ఐదు ఇండ్లలో కరెంట్ షాట్ రావడం జరుగుతుంది ఈ విషయాన్ని కూడా ఏఈ చక్రపాణి కి తెలియజేయడం జరిగింది వర్షాకాలం కాబట్టే గాలులో వేస్తుంటాయి రాత్రి వేళల్లో కరెంటు సమస్యలు తలెత్తుతాయి ముఖ్యంగా స్కూల్లో పిల్లలు చదువుకునే టైంలో అక్కడ ఏదైతే మంటలో వస్తున్నాయో వెంటనే చెట్లను తీయించి అక్కడి నుంచి ట్రాన్స్ఫారం పక్కనే ఏర్పాటు చేసినటువంటి దానిపైన ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అందరు కూడా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## 1.37 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే విజయరమణ రావు




**పెద్దపల్లి, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు చీకురాయి, బొజ్జన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో 1.37 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవన నిర్మాణాలు ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసి, భూమి పూజ చేశారు. అనంతరం హనుమంతునిపేటలో వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తూ, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం" అని తెలిపారు. రైతు భరోసా ద్వారా 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డులు, ఉచిత బియ్యం, 500 బోనస్, 12,000 పెట్టుబడి సాయం, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 100 మంది చిన్నారులకు మెరుగైన వైద్యం అందించామని, కార్పొరేట్ స్థాయి సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందిస్తున్నామని తెలిపారు. సీడ్ కంపెనీలు ఉచితంగా వరి విత్తనాలు అందించడంతో పాటు, ఎకరాకు 50 వేల లాభం రైతులకు లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓరియంటేషన్ శిక్షణ తరగతులు రాజకీయ ఎదుగుదలకు ఎంతగానో తోడ్పాటునిస్తాయి.

●రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్...
●ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు...




**హైదరాబాద్, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఓరియంటేషన్ శిక్షణ తరగతులు మున్నూరు కాపులకు ఎంతగానో ఉపయోగపడతాయని భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్ అన్నారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ నేతృత్వంలో ఇబ్రహీం పూర్ లోని వెసెల్స్ విల్లాస్ విల్లాస్ లో డాక్టర్ కె.లక్ష్మణ్ ను మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు నేతృత్వంలో కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా డాక్టర్ కే.లక్ష్మణ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మున్నూరు కాపులు ముందుకు సాగాలని సూచించారు. ఇటీవల నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా విజయం సాధించిన సందర్భంగా డాక్టర్ కోవా లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ మున్నూరు కాపు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్లకు, జిల్లాల అధ్యక్షులకు శిక్షణ తరగతులను నిర్వహించాలని, అపెక్స్ కమిటీ మరియు సంఘం నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. మున్నూరు కాపు రాజకీయ ఎదుగుదలకు ఓరియంటేషన్ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా అన్ని కులాలను కలుపుకుపోయి వారి సంక్షేమం కోసం కూడా మున్నూరు కాపు సంఘం పాటుపడాలని డాక్టర్ కే.లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ పెద్దలు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఇచ్చిన సలహాలు సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని, సంఘ కార్యక్రమాల నిర్వహణ కోసం సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్లకు, జిల్లాల అధ్యక్షులకు ఈనెల 15వ తేదీ న చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల నిర్వహణ తీరు గురించి ఎంపీ లక్ష్మణ్ కు పుటం పురుషోత్తం రావు వివరించారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బుక్క వేణుగోపాల్ పటేల్, డాక్టర్ జెఎన్ వెంకన్న పటేల్, మహిళా అధ్యక్షురాలు బండి పద్మ పటేల్, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు మంగళరాపు లక్ష్మణ్ పటేల్ ఇసంపల్లి వెంకన్న పటేల్, సంగం ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లు పటేల్, ఉప్పు సత్యనారాయణ పటేల్, నందనం దివాకర్ పటేల్, యంజాలా పద్మయ్య పటేల్, కర్ర వెంకన్న పటేల్, పోతంశెట్టి వెంకన్న పటేల్, ఆనంతుల నవీన్ పటేల్, చక్రం నాగరాజు పటేల్, కాసాలా తులసి పటేల్, నాచారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పాదం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిని అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ విమర్శలు: కాంగ్రెస్ నేతలు




**హనుమకొండ, జూలై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రజా పాలనను ఓర్వలేక బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుడు ఆరోపణలు, బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. బుధవారం కాంగ్రెస్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 'స్థానిక నాయకత్వం లేకపోవడం, ప్రజా సమస్యలపై స్పందించలేకపోవడం, స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేయలేకపోవడం గత పాలకుల వైఫల్యంగా నిలిచింది. నాయిని గారు పార్టీలకు అతీతంగా అన్ని డివిజన్లకు నిధులు కేటాయిస్తున్నారు. 300 కోట్ల స్మార్ట్ సిటీ నిధులను తిరిగి తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు" అని నేతలు పేర్కొన్నారు. 45వ డివిజన్‌కు 4 కోట్లు, డిప్యూటీ మేయర్ డివిజన్‌కు 2.46 కోట్లు, పరకాల నియోజకవర్గంలోని 3 డివిజన్లకు 9 కోట్లు కేటాయించారని ఆధారాలతో వివరించారు. భద్రకాళి చెరువు, బండ్ అభివృద్ధి, మాడ్ విధుల అభివృద్ధి వంటి పనులు ప్రజల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, ఝాన్సీ రాణి, మాజీ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూమిని, పర్యావరణాన్ని రక్షిద్దాం

● రైతులకు సేంద్రియ సాగు నైపుణ్య శిక్షణపై కేంద్రానికి తెలంగాణ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి విజ్ఞప్తి...




**న్యూ ఢిల్లీ, జూలై 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, టిఆర్ హెచ్ ఎస్ ఎస్ జాతీయ సలహాదారు డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి , న్యూ ఢిల్లీలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ సింగ్ చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిసి, సేంద్రియ వ్యవసాయ శిక్షణపై రైతుల సమస్యల పరిష్కారానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతుల శ్రేయస్సు, వ్యవసాయ నైపుణ్య అభివృద్ధి, మరియు సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు: త్యాగి జీ, ఆర్ ఎల్ డి జాతీయ ప్రధాన కార్యదర్శి కపిల్వాయి దిలీప్ కుమార్ జీ గారు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విట్టల్, ప్రముఖ జర్నలిస్టు మరియు ప్రజానీక మిత్రుడు డా.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్యంపై ప్రజల్లో ఉన్న అవగాహనతో పాటు, రసాయనిక ఉత్పత్తుల మీద భయం పెరిగింది. దీని వలన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులపై డిమాండ్ అధికమవుతోంది. అయితే, రైతులకు తగిన శిక్షణ లేకపోవడం, పెట్టుబడి తిరిగి రాకపోవడం వంటి సమస్యల వల్ల, వారు ఆర్థికంగా నష్టపోతున్నారు మరియు తీవ్రమైన పరిస్థితుల్లోకి వెళ్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, ఈపీడీసీ ఆధ్వర్యంలో ఫీల్డ్ లెవెల్ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా రైతులు ప్రకృతి, సేంద్రియ సాగుపై పూర్తైన అవగాహన పొందగలుగుతారు. యువ రైతులు నైపుణ్యాలతో రైతాంగ రంగంలో ఉజ్వల భవిష్యత్తు సాధించగలుగుతారు. ప్రభుత్వ మరియు ఈపీడీసీ సంయుక్త భాగస్వామ్యంలో ఇది అమలవుతుంది. ఈ సందర్భంగా కేంద్ర నైపుణ్య అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యక్రమానికి సానుకూలంగా స్పందించింది. ఈ యూనిట్ ప్రోగ్రామ్ కు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి, ఈపీడీసీతో తో సహకరించాలని గోపాల్ రెడ్డి కోరారు. ఇది ఇలా ఉండగా ఈ సమావేశం ద్వారా రైతులకు నైపుణ్య విద్య అందించే దిశగా రాజకీయ, పర్యావరణ మరియు విద్యా నిపుణుల సమిష్టి కృషి ప్రారంభమైంది.